సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 3 ఏప్రిల్ 2025 | పేజీలు 8

విజయవాడకు ప్రత్యేక గుర్తింపు తేవడంలో..

# భాగస్వాములుకండి

- బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల్లో పాల్గొనండి
- పర్యాటకులను ఆకర్షించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించండి
- పోటీలో విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులు అందిస్తాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపు



వివరాలు 2లో

బెజవాడలో ప్రైవేట్ స్కూల్స్

# వేధింపులు

విద్యా సంవత్సరం పూర్తవబోతుంది. పరీక్షలు సమీపిస్తున్నాయి. ఇంకేముంది షరామామూలుగానే తల్లిదండ్రులపై స్కూల్ యాజమాన్యం ఒత్తిళ్ళు... తరచూ ఫోన్లు... స్కూలు పిల్లలకు హాల్ టిక్కెట్లు ఇవ్వకపోవడం ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలో అన్ని రకాలుగా వేధింపులకు గురి చేయడంతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల వేధింపులతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు తల్లిదండ్రులు.. చేసేదేమీలేక ఫీజు కన్సెషన్ అడిగితే ఫీజులు కట్టకుండా పరీక్షలు రాపించమంటూ చులకనగా మాట్లాడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖాధికారులు ఘోరంగా విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.




(విజయవాడ బ్యూరో, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్)

- ఫీజులు కడితేనే పరీక్షలు రాపిస్తామంటూ తల్లిదండ్రులపై ఒత్తిళ్ళు
- హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- తోటి పిల్లల ముందు చులకనగా మాట్లాడుతున్న ఉపాధ్యాయులు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖాధికారులు

వివరాలు 2లో

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా..

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ

- నాణ్యమైన విద్యతోనే చిన్నారుల బంగారు భవితకు బాటలు
- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య
- పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు తల్లిదండ్రుల సహకారం అవసరం
- కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ



పామర్రు ఏప్రిల్ 02 మేజర్ న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సంపూర్ణ

7

అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన

# 3వ వక్ఫ్ బోర్డ్ సమావేశం



- ప్రవేశపెట్టిన అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం
- ముస్లింలకు ఉచిత విద్య అందించేందుకు వక్ఫ్ బోర్డ్ నూతన పథకం
- 933 ఎకరాల వక్ఫ్ భూమిని 3 ఏళ్లకు లీజుకు ఇవ్వనున్నాం
- కమర్షియల్ భూములను అభివృద్ధి చేసేందుకు ఈఓఐ కింద ఆహ్వానిస్తున్నాం
- జాతీయ, అంతర్జాతీయ డెవలపర్ లు, పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి
- వక్ఫ్ ఆస్తుల అద్దె సవరణకు రెంట్ రివ్యూ కమిటీ ను నియమించాం
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

2

## హోటల్‌లో అగ్నిమాపక నిరోధ పరికరాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వీఎంసీ ఫైర్ సిబ్బంది









**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి బుధవారం వైబ్రాంట్ హోటల్, ఎంజీ.రోడ్, మినర్వా గ్రాండ్, సర్వీస్ రోడ్, ఏలూరు రోడ్ లోనిహోటల్స్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ తనిఖీ లో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.

## సీడాప్ ఆధ్వర్యంలో
## జాబ్ మేళా, శిక్షణా కార్యక్రమాలు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) వారి ద్వారా ఏప్రిల్ 17వ తేదీన మైలవరం, మే 2వ తేదీన నందిగామ, విజయవాడ ఈస్ట్, మే 16వ తేదీన జగ్గయ్యపేట, విజయవాడ సెంట్రల్, మే 23వ తేదీన తిరువూరు, విజయవాడ వెస్ట్ యన్.టి.ఆర్ జిల్లాలలోని ప్రదేశాలలో జాబ్ మేళాలు నిర్వహించుటకు షెడ్యూల్ (జాబ్ కాలెండర్) విడుదల చేయడమైనది. కావున జిల్లాలోని మైనారిటీ వర్గములకు చెందిన యువత కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగావకాశములను పొందగలరని తెలియజేయడమైనది. అలాగే, అన్ని మైనారిటీ వర్గములకు చెందిన అనగా, ముస్లిం, క్రైస్తవ, సిఖ్, బౌద్ధ, జైన మొ. యువత తగిన అర్హతను బట్టి https://seedap.ap.gov.in అను వెబ్ సైటులో యూత్ రిజిస్ట్రేషన్ కాలమ్‌లో క్లిక్ చేసి, కోర్సు వివరాలు క్లిక్ చేయగా, వివిధ రంగాలకు చెందిన శిక్షణా కార్యక్రమాల వివరాలు ఉంటాయి,, ఆయా ప్రదేశాలలో జరుగు శిక్షణా కార్యక్రమములకు తప్పనిసరిగా హాజరు అయి ఈ సదవకాశమును సద్వినియోగము చేసుకొనవాలసినదిగా కోరడమైనదని షేక్ ఫర్జానా బేగం, కార్య నిర్వాహక సంచాలకులు, మైనారిటీ కార్పొరేషన్ వారు తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన ఇతర వివరములకు : www.seedap.ap.gov.in అను వెబ్ సైటు ను సంప్రదించవచ్చును., జాబ్ మేళాల గురించి సమాచారానికి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వారిని గాని లేదా జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏ. పి. స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారిని స్వయముగా గాని లేదా ఫోన్ నెం. 0866-2491148 కు కాల్ చేసి సంప్రదించవచ్చును.

## 862.70 కోట్లతో ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక రుణ ప్రణాళిక విడుదల

**ఏప్రిల్ 11 నుండి మే 20 వరకు రుణ దరఖాస్తుల ఆన్ లైన్ రిజిస్ట్రేషన్స్**

**సర్వీస్, రవాణా, అగ్రికల్చర్ సెక్టార్లుగా 20 వేల 692 మందికి లబ్ధి**

**హర్షం వ్యక్తంచేసి, పారదర్శక మంజూరుకు అభ్యర్థించిన ఎస్సీ నిరుద్యోగులు**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2025 - 26 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పలు యూనిట్ల ప్రాతిపదికన ఆర్థిక చేయూతగా వ్యక్తిగత రుణాలు అందించడానికి మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రకారం ఏప్రిల్ 11 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తుల రిజిస్ట్రేషన్స్ ప్రారంభమవుతాయి. ఇందులో సర్వీస్ సెక్టార్ - 1లో 103.87 కోట్లతో 3770 యూనిట్ల కు రెండున్నర నుండి 3 లక్షల వరకు (60 శాతం సబ్సిడీ, 35శాతం బ్యాంకు రుణం, 5శాతం లబ్దదారుడి వాటా), సెక్టార్ - 2 లో 403.22 కోట్లతో 10,490 యూనిట్లకు 3 నుండి 5 లక్షల వరకు, సెక్టార్ - 3లో 2 కోట్లతో 10 యూనిట్లకు 20 లక్షల చొప్పున (సబ్సిడీ 40 శాతం, బ్యాంకు రుణం 55 శాతం, లబ్దదారుడి వాటా 5 శాతం), ట్రాన్స్ పోర్ట్ సెక్టార్ లో 335.40 కోట్లతో 6240 యూనిట్లకు 3 నుండి 10 లక్షల వరకు (సబ్సిడీ 40-50 శాతం, బ్యాంకు రుణం 45-55 శాతం, లబ్దదారుడి వాటా 5 శాతం), అగ్రికల్చర్ సెక్టార్ లో 18.2 కోట్లతో 182 యూనిట్లకు (5 మంది (గ్రూపు యూనిట్) 10 లక్షల పరిమితితో (సబ్సిడీ 40 శాతం, బ్యాంకు రుణం 55 శాతం, లబ్దదారుడి వాటా 5 శాతం)తో రాష్ట్ర వ్యాప్తంగా 20,692 యూనిట్లు మంజూరుకు గాను బ్యాంకు రుణంగా 478.85 కోట్లు, కార్పొరేషన్ సబ్సిడీగా 340.71 కోట్లు, లబ్దదారుడి వాటా 43.13 కోట్లు వెరసి మొత్తం 862.70 కోట్ల రుణ ప్రణాళికను సిద్ధం చేసింది. 32 రకాల సేవా, రవాణా, వ్యవసాయ స్కీముల ద్వారా 20 వేల 692 మందికి లబ్ధిని చేకూర్చుతున్న ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు సంబంధిత ధృవ పత్రాలు విద్యార్హత, కుల, ఆదాయ, డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్, రేషన్ కార్డ్ లతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎస్సీ రుణ ప్రణాళికపై హర్షం, అభ్యర్ధన :** సుదీర్ఘ కాలం తర్వాత ఎస్సీ కార్పొరేషన్ రుణ ప్రణాళికను విడుదల చేయడంపై ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అలాగే అవినీతి, అక్రమాలు, పైరవీలకు చోటులేకుండా బినామీదార్ల పరం కాకుండా అర్హత ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకంగా రుణాలు మంజూరు చేసి నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకుల స్వయం ఉపాధికి, ఆర్థిక పరిపుష్టికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని, అధికారులను అభ్యర్థించారు.

## ప్రజా వేదిక కార్యక్రమ విజయవంతానికి పటిష్ట ఏర్పాట్లు





**చందర్లపాడు, మార్చి 5, మేజర్ న్యూస్ :** ఈ నెల 5న బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా నందిగామ నియోజకవర్గం, చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో జరిగే ప్రజా వేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ముప్పాళ్లలోని వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా జిల్లాలో తొలి ప్రజావేదిక కార్యక్రమం జరగనుందని.. ఇందులో గౌరవ ముఖ్యమంత్రి స్థానిక ప్రజలతో ముచ్చటిస్తారని.. ప్రధానంగా పీ4 విధానంలోని బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో పేదరిక నిర్మూలన ప్రణాళికపై చర్చించడం జరుగుతుందని వివరించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలుచేయడం జరుగుతోందని, వాటిని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు, పీ4 విధానం, పీ 4 సర్వే తదితరాలపై ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమ ప్రాంగణం వద్ద ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డీపీవో పి.లావణ్య కుమారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాస శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## లాక్మే ఫ్యాషన్ వీక్‌లో అరంగేట్రం చేసిన మ్యాక్స్ ఫ్యాషన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రము ఖ ఫ్యాషన్ డెస్టినేషన్‌గా పేరుగాం చిన లాక్మే ఫ్యాషన్ వీక్ ఎఫ్ డీసీఐ యొక్క 25వ ఎడిషన్‌లో మాక్స్ ఫ్యాషన్ అరంగేట్రం చేసింది. దీనికి ప్రముఖ నటి కేల్కి కేక్లా నాయకత్వం వహించారు. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన రన్ వేలలో ఒకటైన హై స్ట్రీట్ స్టైల్ ని మాక్స్ ఫ్యాషన్ సరికొత్తగా లిఖించిందని ఈ సందర్భంగా మ్యాచ్ మార్కెటింగ్ హెడ్ పల్లవి పాండే చెప్పారు. ప్రపంచ ఫ్యాషన్ అందరికీ అందుబాటులో ఉండే, ట్రెండ్-ఆధారిత సులభంగా ధరించగలిగే స్టైల్‌ని మ్యాక్స్ ఫ్యాషన్ స్వీకరిస్తుందని ఈ రన్ వే ద్వారా చాటిచెప్పినట్లు అయ్యిందన్నారు. ఇక మ్యాక్స్ ఫ్యాషన్ కు చెందిన సిసిలియన్ సమ్మర్ అమాల్ఫీ ఎస్కేప్ కలెక్షన్‌లను ప్రారంభించడంతో, మాక్స్ ఫ్యాషన్ హై స్ట్రీట్ ఫ్యాషన్‌ను సరికొత్తగా నిర్వచించినట్లు అయ్యిందన్నారు. తద్వారా అందరికి నచ్చే, అందరూ మెచ్చే ఫ్యాషన్‌ను ఇప్పుడు లక్షలాది మందికి అందుబాటులో ఉండేలా చేసిందన్నారు. కల్కి కేక్లా రన్‌వేపై ఫ్యాషన్ దుస్తులను ప్రదర్శించారు. రాపర్లు ఇర్ఫానా, ఎంసీ పాండా తమ హై వోల్టేజ్ పర్ఫార్మెన్స్ తో రన్‌వే కి హంగులు దిద్దారు. సిసిలియన్ సమ్మర్ ప్రధాన వేదికపైకి వచ్చి, బోల్డ్ రంగులు, క్లాసిక్ ప్రింట్లు గాలులతో కూడిన సిల్హౌట్‌ల తో ప్రేక్షకులను అలరించారు. మ్యాక్స్ హెడ్ సుమిత్ చంద్నా మాట్లాడుతూ 520 కి పైగా స్టోర్‌ల ద్వారా లేదా పెరుగుతున్న మా ఆన్‌లైన్ ఉనికి ద్వారా అయినా. లాక్మే ఫ్యాషన్ వీక్ అనేది ఫ్యాషన్‌ను కేవలం ఆకాంక్ష గురించి మాత్రమే కాకుండా, ప్రాప్యత, చేరిక గురించి మా దృష్టికి సహజమైన పొడిగింపు గా చెప్పారు. 210 నగరాల్లో 520 కి పైగా దుకాణాల బలమైన ఆన్‌లైన్ ఉనికితో, మాక్స్ ఫ్యాషన్ కేవలం దుస్తులను అమ్మడం మాత్రమే కాదు - ఇది భారతీయ ఫ్యాషన్ నియమాలను తిరిగి వ్రాస్తోందని అన్నారు.

## స్మార్ట్ థింగ్స్ శక్తితో 'కస్టమైజ్డ్ కూలింగ్'ను పరిచయం చేసిన సామ్‌సంగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత దేశంలోని ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ తాజా ఆవిష్కరణ 'కస్టమైజ్డ్ కూలింగ్'తో ఇంటి చల్లదనాన్ని పునర్నిర్వచిస్తోంది. ఈ తరహా మొట్టమొదటి ఫీచర్, సామ్‌సంగ్ స్మార్ట్ ఎయిర్ కండిషనర్లను వర్క్స్ విత్ స్మార్ట్‌థింగ్స్ సర్టిఫైడ్ ఫ్యాన్లు, స్విచ్‌లతో సమకాలీకరిస్తుంది. మెరుగైన విద్యుత్ పొదుపుతో నిరంతరాయ సౌకర్యాన్ని అందిస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ స్మార్ట్‌థింగ్స్ అనుభవంతో, వినియోగదారులు ఇంటి చల్లదనాన్ని అనుభవించే విధానాన్ని సామ్‌సంగ్ మారుస్తోంది. ఇది సౌకర్యవంతమైన నిద్రను నిర్ధారించడం లేదా పగటిపూట సులభంగా స్మార్ట్ సౌకర్యాన్ని అందించడం అయినా.. ఏసి, ఫ్యాన్ సెట్టింగ్‌ల మధ్య టగ్-ఆఫ్ వార్ చివరకు ముగుస్తుంది.

## కాలిఫోర్నియా బాదంపప్పులతో ఆరోగ్యాన్ని లోపల నుండి పోషించుకోండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ నెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, మంచి ఆరోగ్యం అంటే ఎక్కువ కాలం జీవించడం మాత్రమే కాదు.. ఆరోగ్యకరమైన, మెరుగైన జీవితాన్ని గడపడం గురించి అని మనకు గుర్తు చేస్తుంది. సమతుల్య ఆహారం మొత్తం ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి పోషకాహారం అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి. బాదంపప్పు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ భోజనంలో చేర్చడం అతి సులభమైనప్పటికి, ప్రభావవంతమైన మార్గం. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బాదంపప్పు అయిన కాలిఫోర్నియా బాదంపప్పులు ప్రోటీన్, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, జింక్, విటమిన్-ఈ వంటి 15 ముఖ్యమైన పోషకాల సహజ వనరు. ఇవి ఆరోగ్యకరమైన జీవనశైలికి తెలివైన జోడింపుగా ఉంటాయని న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణ స్వామి పేర్కొన్నారు.



## దుర్యోధన పాత్రలో రాణించిన జొన్నలగడ్డ జగన్మోహన శర్మ



**అమరావతి మేజర్ న్యూస్ :** దుర్యోధన పాత్రలో జొన్నలగడ్డ జగన్మోహన శర్మ ప్రేక్షకులను బాగా మెప్పించారని, ఆయన వర్చస్సు అభినవ దుర్యోధన పాత్రధారి కైకాల సత్యనారాయణ మాదిరిగా హావ భావాలు ప్రదర్శించారని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు సతీమణి జానకీ లక్ష్మి కొనియాడారు. నిజాంపేట్ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం తొలిరోజు జరిగిన శ్రీ కృష్ణ రాయబారం నాటకం ప్రదర్శించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అకలంకం బదరీ నారాయణాచార్యులు, వైదేహి దంపతులు, నరసింహాచార్యులు, కళ్యాణి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పండితులను సత్కరించిన ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు



**అమరావతి మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వావసు నామ సంవత్సరము అందరికీ మేలుచేస్తుందని, చేస్తున్న వ్యాపార, వాణిజ్య, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తాయని, విద్యార్థులకు సరస్వతీ కటాక్షం లభిస్తుందని, ప్రకృతి సమతుల్యం కలిగి మంచి ఆరోగ్య ఫలాలు సిద్దిస్తాయని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో పలువురు పండితులకు "శ్రీధరమల్లె" వారి చిరుకానుక ఆయన అందచేశారు. పండితులకు శాలువాలు కప్పి చందన తాంబూలాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ తాము ఆధ్యాత్మిక చింతన కార్యక్రమంలో భాగంగా ఐదు రాష్ట్రాలలో ఉన్న కొన్ని దేవాలయాలను సందర్శించామని చెప్పారు. హిందూ సంస్కృతి సాంప్రదాయం దేవాలయాల చరిత్ర భక్తులకు తెలియ చేయాలనే తపనతో దేవాలయాలకు సంభందించిన పుస్తకాలను రూపొందించి భక్తులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు,కర్నాటక, గుజరాత్ రాష్ట్రాలలోని కొన్ని దేవాలయాలను సందర్శించి అక్కడి దేవాలయాల స్థల పురాణము, చరిత్ర పుస్తక రూపంలో ప్రింట్ చేయించామని, ఈ ఐదు రాష్ట్రాలలో పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయనున్నట్లు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు ప్రకటించారు. తులసి మొక్కలు పంపిణీ ఇలా వుండగా నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో,భక్తుల సహకారంతో తులసీ మొక్కలు పంపిణీ చేశారు.

## వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ చేసిన గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమం మంగళ వారం జరిగింది. కానూరు పంచాయితీ కి 441 పెన్షన్స్ కి గాను 20,05,000/- రూపాయలు మంజూరుచేసారన్నారు. ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ నెలలో మరణించిన చెక్కా ఏడుకొండలు (పెన్షన్ దారుడు) భార్య చెక్కా లక్ష్మికి వితంతు పెన్షన్ ఈ నెలలో నూతనంగా మంజూరు చేయడం జరిగిందని, ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణి చేస్తున్నారని గ్రామ ప్రజలకు తెలియజేయడంతో, హర్షం వ్యక్తం చేసారు.పంచాయతీ సెక్రెటరీ, బొమ్మిడి ఏడుకొండలు, విజయ్ లు పాల్గొన్నారు.

# 20 వరకు శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల తిరు కళ్యాణ మహోత్సవాలు

### ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు





**అమరావతి మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ చాంద్రమాన "విశ్వావసు" నామ సంవత్సర చైత్రమాస శుద్ధపాడ్యమి ఆదివారం అనగా మార్చి 30 వ తేదీ నుండి ఏప్రిల్ 8 వ తేదీ వరకు హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ లో వేంచేసియున్న ఆశ్రిత జన. జనవత్సలుడు, ధర్మ పారాయనుడు, పితృవాక్య. పరిపాలకుడు, జగత్కళ్యాణ చక్రవర్తి, దశరధనందనుడు, సకల గుణాభిరాముడు అగు శ్రీరామచంద్ర స్వామి వారి ఆలయమునందు వసంత నవరాత్రులు, శ్రీ సీతారామ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల వివరాలు ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు విడుదలచేశారు. ఈనెల 30 వ తేదీ ఆదివారం అక్షయ కృతి అకాడమీ వారిచే శ్రీమాన్ జొన్నలగడ్డ జగన్మోహన శర్మ, శ్రీ కృష్ణ రాయబారం నాటకం జరుగును. 31 వ తేదీ సోమవారం స్వరూపారాణి శిష్య బృందంతో కూచిపూడి నాట్య కళా ప్రదర్శన, శ్రీ రామ కృష్ణ నాట్యమండలి జొన్నలగడ్డ జగన్మోహన శర్మచే శ్రీ కృష్ణ తులాభారం నాటకం జరుగును. ఏప్రిల్ 1 వ తేదీన మంగళవారం కె. ఎ.ఎస్. మ్యూజిక్ అకాడమీ వారిచే సంగీత కచేరీ, వివేక చూడామణి డ్యాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి భరత నాట్య ప్రదర్శన జరుగును. 2 వ తేదీన బుధవారం నిజాంపేట్ శ్రీకృష్ణ నృత్యాలయ వారిచే నాట్యాచార్య జక్కా శ్రీకృష్ణ ఆధ్వర్యంలో పిల్లలచే శ్రీ సీతారామ కళ్యాణ ఘట్టం, భరత నాట్య ప్రదర్శన జరుగును. 3 వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు శ్రీమాన్ అకలంకం వెంకటరణబాచార్యులుచే సంగీత విభావరి, 4 వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ముత్తయిదువులచే పసుపు దంపుట జరుగును. 5 వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి తలంబ్రాలు బియ్యం కలుపుతారు. శ్రీ సీతారామ స్వామి వార్ల ఎదురుకోలు సన్నాహాలు జరుగును. 6 వ తేదీ ఆదివారం ఉదయం 4 గంటలకు పునర్వసు నక్షత్రము సందర్భంగా స్వామి వార్ల విశేష అభిషేకము, ఉదయం 9 గంటలకు స్వామి వార్ల తిరుకళ్యాణ మహోత్సవం, సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ సేవ, రాత్రి 7 గంటలకు చి. శ్రావ్యచే సంగీత విభావరి జరుగును. 7 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు సుదర్శన సహిత ధన్వంతరీ హోమం, మహా పూర్ణాహుతి అనంతరం మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్లకు వసంతోత్సవం, చక్ర స్నానము మరియూ. మహదాశీర్వచనం, శాస్త్రంత్రం 5 గంటలకు ధ్వజ అవరోహణము, ద్వాదశ ప్రదక్షిణములు, స్వామివార్ల పవళింపు సేవ జరుగును. 20 వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి వార్లకు విశేష పుష్ప యాగము ( లక్ష పుష్పములతో) జరుగును. స్వామి వార్ల తిరుకళ్యాణ మహోత్సవంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులతో రావాలని దేవస్థానం కమిటీ కొలను తేజ శ్రీనివాస రెడ్డి, కొలను శ్యామల భద్రా రెడ్డి, విశ్వశ్రీ తదితరులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిరంతరం కృషి

**ప్రజల అర్జీలను జవాబుదారి విధానంతో స్వీకరిస్తాం**

**ఇకపై ప్రతి బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ఇకపై ప్రతి బుధవారం మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు స్పష్టం చేశారు.మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను శాసనసభ్యులు కృష్ణప్రసాదు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. మొత్తం 105 మంది వారి సమస్యలపై అర్జీలు సమర్పించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే కొన్ని సమస్యలకు పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి బుధవారం మండల కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అర్జీలను శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషిచేయడం జరుగుతోందన్నారు. ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి సమస్యలను సులభంగా పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వచ్చిన ప్రతి సమస్యను ఆన్ లైన్ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. దీనివలన సమస్య త్వరగా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించవద్దన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.25 కోట్లతో అభివృద్ధి పనులు.మైలవరం నియోజకవర్గంలో రూ.25 కోట్ల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇందులో దాదాపు రూ.22 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు పూర్తికాగా, మరో రూ.3 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ, పోలీస్ శాఖకు సంబంధించిన సమస్యలపై ఎక్కువగా అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను అన్ని విధాలుగా అండగా కూటమి ప్రభుత్వం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటోందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు కృష్ణప్రసాదు బుధవారం సాయంత్రం ప్రారంభించారు. అక్కడకు విచ్చేసిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లాలో 107 రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించినట్లు పేర్కొన్నారు.సాధారణ రకం ధాన్యానికి 100 కిలోలకు రూ.2,300లు, 75 కిలోలకు రూ.1,725లు, (గ్రేడ్ 'ఎ' రకం ధాన్యానికి 100 కిలోలకు రూ.2,320లు, 75 కిలోలకు రూ.1,740లు ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించిందన్నారు.తూకం, తేమ శాతం విషయంలో ఎలాంటి తేడాలు లేకుండా నిబద్ధతతో కొనుగోలు చేయడం కూటమి ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు.ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగించామన్నారు. కొనుగోలు చేసిన తర్వాత 48 గంటల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు వెల్లడించారు.ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. ఇప్పటివరకు ఏపీలో రూ.8,000 కోట్లకు పైగా విలువైన 34,78,445 మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.గత ప్రభుత్వ పాలనలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వం ఏ మిల్లుకు ధాన్యం అమ్మాలనేది కూడా నిర్ణయించేదని, రైతులు మిల్లుల వద్ద రాత్రింబవళ్లు వేచి ఉండాల్సి వచ్చేదని ఆయన అన్నారు. ఎంత చేసినా సరైన మద్దతు ధర లభించేది కాదని, తేమ శాతం పేరుతో రైతులకు నష్టం కలిగేదన్నారు.ధాన్యం అమ్మినా డబ్బులు ఎప్పుడు వస్తాయో, అసలు వస్తాయో లేదో కూడా తెలియని అయోమయ పరిస్థితి నెలకొనేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యల మీద దృష్టి సారించిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్







**వీరులపాడు, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం వీరులపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పని చేయాలని సూచించారు. ప్రజా దర్బార్‌లో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు. వీరులపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో పశువుల కొరకు ఏర్పాటుచేసిన నీటి కుంటల పనులకు అధికారులు, కూటమి నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసీ చైర్మన్



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసం రామ కృష్ణ, తమ్ముడు దాసం హరికృష్ణ నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక వేడుకలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన ప్రముఖ నాయకుల తో పాటు ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), పువ్వాడ రవి, జనసేన పార్టీ నాయకులు కొండవీటి శ్రీనివాస్, గ్రామ జనసేన అధ్యక్షులు కొండవీటి నాని, కొండవీటి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, జీళ్ల శ్రీనివాస్ తదితరులు హాజరై, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## తులశమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం చాగంటిపాడు శివారు కళ్ళంవారి పాలెంలో బుధవారం జరిగిన కళ్ళం తులశమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులశమ్మ చిత్రపటానికి పూలు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాకుళేశ్వరస్వామిని దర్శించుకున్న ఏఎంసీ చైర్మన్



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలోని శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయంలో ఆంధ్ర మహావిష్ణు స్వామి వారిని ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనక దుర్గ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల నుంచి ప్రత్యేక ఆశీర్వచనాలను స్వీకరించారు. ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ కూటమి శ్రేణులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), మాజీ ఎంపీటీసీ సభ్యులు సీతారామరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన నాయకులు కొండవీటి శ్రీనివాస్, గ్రామ జనసేన అధ్యక్షులు కొండవీటి నాని, కొండవీటి కృష్ణమూర్తి, నాగేశ్వరావు, దుర్గా నాని, జీళ్ళ శ్రీనివాస్, పులగం బాబీ తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ తొండెపు దశరథ జనార్ధన్ పుట్టిన రోజు వేడుకలు చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జరిగాయి. స్థానిక ఏటీఎం సెంటరులో జరిగిన కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, తెలుగుమహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారిలు కేక్ కట్చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మోర్ల శివ, షేక్ నబీఘోరీ, నర్రా చిన్ని, మహమ్మద్ భాషా, దిల్షాద్ నజరానా, పరిశె రాంబాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంక్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తా...

### ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకులో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ-సీ కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు పదోన్నతుల్లో అన్యాయం జరిగిందని, చీఫ్ మేనేజర్లుగా ప్రమోషన్లు ఇచ్చి తిరిగి రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గత జనవరి నెలలో కేడీసీసీ బ్యాంకు ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని బ్యాంకు ఎదురుగా నిరసన చేపట్టగా, స్పందించిన ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఉద్యోగులు నిరసన తెలుపుతున్న ప్రదేశానికి వెళ్లి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదోన్నతుల వ్యవహారంపై ప్రభుత్వంతో చర్చించి తమ డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఉద్యోగులు యార్లగడ్డను నమ్మి నిరసన విరమింప చేశారు. ఆ మేరకు యార్లగడ్డ వెంకట్రావు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగుల సమస్యలను వివరించి పరిష్కరించవలసిందిగా సంబంధిత మంత్రివర్యులను కోరడం జరిగింది. కాగా రెండు రోజుల క్రితం ఎస్సీ, ఎస్టీ, బీసీ-సి కేటగిరీలకు చెందిన ఉద్యోగులకు చీఫ్ మేనేజర్లుగా ప్రమోషన్లు మంజూరు చేస్తూ కేడీసీసీ బ్యాంకు సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన కేడీసీసీ బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును వారి క్యాంపు కార్యాలయంలో కలిసి తమ సమస్యల పట్ల స్పందించి, పోరాడి వారికి న్యాయం జరిగేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కేడీసీసీ బ్యాంకు అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని ఎప్పుడు అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ సోమ వీర్రాజుకు సీతారామయ్య శుభాకాంక్షలు



**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సోము వీర్రాజు ఎమ్మెల్సీగా ఎన్నికైన నేపథ్యంలో బుధవారం ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఈ సందర్భంగా విజయవాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయనను పలువురు కలిసి దుష్యాలపాలతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య బోనం రామిరెడ్డి పాల్గొని ఎమ్మెల్సీ వీర్రాజు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికై హలో చైర్మన్ పోస్టర్ ఆవిష్కరణ



**నందిగామ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు హలో చైర్మన్‌కి ఫోన్ చేసి మీ సమస్యలకు పరిష్కారం పొందగలరు అని నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నందిగామలో పట్టణంలో త్రాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి ముఖ్యమైన సమస్యలకు తగిన పరిష్కారం ఇచ్చు విధంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేయటం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వార్డ్ అడ్మిన్స్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకల్లో శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవుని చెరువుకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు అట్ల తిరుపతిరావు కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం పాల్గొన్నారు. కాబోయే నూతన వధూవరులు శ్రీ లక్ష్మీ, సాంబశివరావు ని ఆశీర్వదించారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ సాయి మోటార్స్ నూతన కార్యాలయం ప్రారంభించిన వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పట్టణంలో శ్రీ లక్ష్మీసాయి మోటార్స్ వారి నూతన కార్యాలయాన్ని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం సందర్శించారు. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదుని యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జోగి రమేష్‌కు అభినందనలు తెలిపిన వైసీపీ నాయకులు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్‌ని ఇబ్రహీంపట్నంలోని ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపి సన్మానించిన మైలవరం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చామల సీతారామిరెడ్డి, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు శీలంబ్ర హ్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గర్నెపూడి వెంకటరావు, మైలవరం పట్టణ అధ్యక్షులు పాల నారాయణరెడ్డి లు. వీరితోపాటు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఏఎంసి మాజీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, మాడపాటి శ్రీనివాసరావు, తోట తిరుపతిరావు, మా దు రామారావు, చనుమోలు రవి, బోలగాని శ్రీనివాసరావు, ఇస్లావత్ స్వామి, రాజా, సురేంద్ర తదితరులు ఉన్నారు.



## గ్రామాలలో ప్రజల దాహార్తిని తీర్చాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి డి. సుబ్బారావు అధ్యక్షన తాగు నీటి సమస్యపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ 22 గ్రామ పంచాయతీలలో గల 452 చేతిపంపులలో 31 పంపులు రిపేర్లు వీటిని 3 రోజులలో ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు, గ్రామ, పంచాయతీలలో అన్నీ బావులను ఎల్లవేసి శుభ్రపరచాలన్నారు. సమావేశంలో వచ్చిన దేవరకోట, లంకపల్లి గ్రామపంచాయతీలలో తాగునీటి సరఫరా సమస్యలపై ఆ రెండు గ్రామపంచాయతీలను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుగుణ కుమారి, విస్తరణాధికారి (పి.ఆర్ అండ్ ఆర్.డి) కే వెంకటేశ్వరరావు తో సందర్శించి సమస్యను పరిష్కరించుటకు నిధులు కేటాయింపుగాను అంచనా తయారు చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులతో సమావేశం



**పామర్రు ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులకు పామర్రు సిఐ వి.శుభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శుభాకర్ మాట్లాడుతూ విగ్రహాల రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వారితో చర్చించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల విగ్రహాల ధ్వంసం, అలాగే పలు విగ్రహాల పట్ల అవమానకర రీతిలో వ్యవహరించడం వంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారికి వివరించారు. ఈ సమావేశంలో ఎస్సై వి. రాజేంద్రప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటం ద్వారా జీవితంలో స్థిరపడేందుకు మార్గం సుగమం చేసుకోవాలని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్లు డా. వేములపల్లి సురేష్ – రోజా దంపతులు అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఐవీఎం ఆధ్వర్యంలో 5వ తరగతి నుంచీ డిగ్రీ వరకు చదివే 220 మంది వివిధ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్, విద్యాసామాగ్రిని అందచేశారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు పి. రాజేష్, వేములపల్లి విజయ,స్వీతిన్, సోఫి తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో చల్లపల్లి మండలం రామానగరం శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి బహుమతులు సాధించారు. ఒలింపియాడ్ రెండవ పరీక్షలో సిద్దెల శామ్యూల్ రాజ్, వేములపల్లి యువన్ కార్తికేయ, గణపరెడ్డి వేద వైష్ణవి, మత్తి తీక్షిక, గరికిపాటి రఘురాం, కొల్లిపర అక్షర, మార్పుల సూరజ్కుమార్, మార్తుల సూర్యకిరణ్ రెడ్డి, మేకల యశస్వి పవన్కుమార్, డొక్కు నవనీత్ కృష్ణలు బంగారు పతకాలతోపాటు బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ డి.సురేష్ తెలిపారు. వీరితోపాటు మరో 50 మంది కన్సొలేషన్ బహుమతులు మొత్తం 174 మంది విద్యార్థులు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారన్నారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ ఎం.మురళీకృష్ణ, రీజనల్ ఇన్చార్జి రాజేష్బాబు, ప్రిన్సిపాల్ డి.సురేష్ అభినందించారు.

# రెండు రోజులు 7లక్షల50వేలు క్యాసినో బెట్టింగులో డమాల్









**కంచికచర్ల మేజర్ న్యూస్ :** సచివాలయం త్రీ లో తోట తరుణ్ అనే వెల్ఫేర్ అసిస్టెంట్ మంగళవారం పెన్షన్ నగదు 7, లక్షల 50 వెలుతీసుకొని పరారైన ఘటన అందరికి తెలిసిందే. ఈ ఘటనపై ఎంపీడీవో పిర్యాదు మేరకు కంచికచర్ల ఎస్ఐ కేసు నమోదు చేసి బుధవారం విచారణ చేపట్టి వెల్ఫేర్ అసిస్టెంట్ తరుణ్‌ని అదుపులోతీసుకొని విచారించారు. ఈ విచారణలో తరుణ్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ ఆడి 7 లక్షల 50 వేలు పోగొట్టుకున్నట్లుగా తేలినట్లు సమాచారం. అతనిపై కేసు నమోదు చేసి నందిగామ కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.గతంలో ఇతనిపై ఇలాంటి నేరాభియోగం ఉన్నప్పటికీ కూడా తరుణ్ కు రెండు రోజులు ముందే పెన్షన్ పంపిణీకి 7,50,000 ఇచ్చి ఎంపీడీవో ఆదేశాలు జారీ చేయడం పై పలు విమర్శలు వస్తున్నాయి. తక్షణమే అతనికి బాధ్యతలు అప్పజెప్పి సొమ్ము అందజేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికంగా పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# వైయస్ జగన్‌ను కలిసిన నందిగామ వైసీపీ శ్రేణులు





**నందిగామ, మార్చి 2, మేజర్ న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన స్థానిక ప్రజాప్రతినిధుల ప్రత్యేక సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు కలిశారు.మార్చి నెలలో జరిగిన నందిగామ మండలం ఎంపీపీ ఉపఎన్నికలలో కూటమి కుట్ర రాజకీయాలకు ఎదురొడ్డి వైసీపీ జెండాని సగర్వంగా తలెత్తుకునేలా ఎంపీపీ పీఠాన్ని నిలబెట్టిన నందిగామ మండల ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధుల తో కలసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వారు కలిశారు. ఈ సమావేశంలో నందిగామ మండల ప్రజాప్రతినిధులను, నాయకులను జగన్మోహన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ కు నూతనంగా ఎన్నికైన ఎంపీపీ పెసరమెల్లి రమాదేవి, మాజీ ఎంపీపీ అరగెల సుందరమ్మ, ఆకుల హనుమంతరావు, జడ్పిటిసి గాదెల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



# బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** బీసీ వార్షిక ప్రణాళికలో భాగంగా బీసీ రుణాల కోసం దరఖాస్తులుచేసుకున్న లబ్దిదారులకు బుధవారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉదయం మండల పరిధిలోని ఆముదార్లంక, నడకుదురు, పురిటిగడ్డ, వెలివోలు, యార్లగడ్డ, పాగోలు, వక్కలగడ్డ, మాజేరు, మంగళాపురం గ్రామాల పరిధిలోనూ, మధ్యాహ్నం నుంచీ లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని దరఖాస్తుదారులకు ఎంపీడీవో ఏవి.రమణ బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరిపారు. 10 గ్రామాల పరిధిలో మొత్తం 270 మంది దరఖాస్తుదారుల్లో 209 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీడీవో ఎవి. రమణతోపాటు అధికారులు, బ్యాంకు మేనేజర్లు తూము ప్రసన్న, వెంకట్, ఎం. కృష్ణసాయి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్ మ్యాపింగ్‌పై సింగలూరును సందర్శించిన కలెక్టర్

### ససేమిరా తరలించడం కుదరదన్న తల్లిదండ్రులు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్రాథమిక పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో తరగతికో ఉపాధ్యాయుడు చదువు నేర్పించడం వలన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం గుడ్లవల్లేరు మండలంలోని సింగలూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ డికె బాలాజీ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లులతో సమావేశమై ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేసే పునాది బాగుండాలని, అదే వారి మంచి భవిష్యత్తుకు దారి చూపుతుందని అన్నారు. 3,4,5 తరగతులను సమీపంలో ఉన్న ఇంకొక ప్రాథమిక పాఠశాలకు మార్చడం వలన అక్కడ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఎక్కువ సమయం కేటాయించి శ్రద్ధతో చదువు చెప్పే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఒకే చోట ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 తరగతులు ఇద్దరు ఉపాధ్యాయులే ఉంటారని, 1, 2 తరగతులకు ఒక ఉపాధ్యాయుడు, మూడు నాలుగు ఐదు తరగతులకు ఇంకొక ఉపాధ్యాయుడు చదువు చెప్పడం వలన విద్యార్థులకు ఏమి చదువుకుంటున్నామో తెలియని అయోమయ పరిస్థితిలో ఉంటారని, వివరించారు. ఏది ఏమైనప్పటికీ తల్లిదండ్రుల నిర్ణయం మేరకే పాఠశాల తరగతులు మార్చడం జరుగుతుందని, వారి అంగీకారం లేకుంటే తరగతులు మార్చడం జరగదని స్పష్టం చేశారు. పిల్లలు బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్క తల్లిదండ్రి ఆ దిశగా ఒకసారి ఆలోచించాలని కలెక్టర్ వారిని కోరారు. అయితే తల్లులు మాత్రం ససేమిరా తరగతులు తరలించడం కుదరదని, యిక్కడే ఉంచాలని, మా పిల్లలందరూ ఈ పాఠశాలలోనే చదివి ఇంజనీరింగ్, ఎంబిఏలు చదివారని మా పాఠశాలలోనే 3,4,5 తరగతులు నిర్వహించాల్సిందేనంటూ పట్టుబట్టారు. దీంతో వారి నిర్ణయాన్ని గౌరవిస్తూ కలెక్టర్ వెనుతిరిగారు. తొలుత సింగలూరు గ్రామ అభివృద్ధి ప్రదాత, సంఘ సేవకులు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు దుశ్శాలువా కప్పి స్వాగతం పలికి సింగలూరు గ్రామ విశిష్టతను గురించి వివరించారు. అనంతరం సింగలూరులోని స్వామి వివేకానంద విగ్రహానికి కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిఇఓ వివిజే రామారావు, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, తహశీల్దార్ బి.లోకరాజు, ఎంపిడిఓ టి. విజయసారధి, ఎంఈఓలు జగన్మోహనరావు, గోపాలరావు, ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ, విఆర్వో భాస్కరరావు, కార్యదర్శులు సిహెచ్ రాజేష్, ఎజెఎల్ నరసింహారావు, వి. ఎలీషారావు, సిఆర్పీలు, ఉపాధ్యాయినులు తదితర అధికారులు, సింగలూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి టాపర్స్, మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు పంపిణీ



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం నున్న లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకుని, 2024లో జరిగిన సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ (ఎస్ఎస్‌సి) పబ్లిక్ పరీక్షలలో రాణించిన 10వ తరగతి విద్యార్థులకు నగదు బహుమతుల ప్రదానోత్సవం బుధవారం జరిగింది. అలాగే పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్న, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆదర్శప్రాయమైన క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను కూడా నగదు అవార్డులతో సత్కరించారు. దాతలు అందించిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డిలు)పై వచ్చిన వడ్డీ రూ.70 వేలతో ఈ బహుమతులను అందజేశారు. నున్నలోని పాఠశాల ఆవరణలోని పూర్వ విద్యార్థుల ఆడిటోరియంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్ రెడ్డి అధ్యక్షతన నగదు బహుమతుల ప్రదాన కార్యక్రమం జరిగింది. పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) తమ సబ్జెక్టులలో 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులను, త్వరలోపదవీ విరమణ చేయబోతున్న తెలుగు ఉపాధ్యాయురాలు అరుణను సత్కరించింది. అలాగే, పూర్వ విద్యార్థి. దాత బుర్రముక్కు నాగి రెడ్డి పదో తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన పీ యుగంధర్, కె గాయత్రి, ఎస్ మనోజ్ వెంకటేష్ కు రూ.5,000, రూ.3,000, రూ.2,000 నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా, దాత నాగి రెడ్డి మాట్లాడుతూ, తాను పాఠశాల విద్యను 1985లో పూర్తి చేశానని తన అనుభవాన్ని ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారుబీ అయితే, ఆ సమయంలో, ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశాలు అందుబాటులో లేవని ఆయన అన్నారు. గత సంవత్సరాలతో పోలిస్తే, పాఠశాలలో సౌకర్యాలు మెరుగుపడ్డాయని ఆయన అన్నారు. అదనంగా, దాతలు నగదు బహుమతులు ఇవ్వడం ద్వారా అత్యుత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులను దత్తత తీసుకోవడం ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడానికి ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులు వారి మద్దతును ఉపయోగించుకోవాలని, పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించడం ద్వారా వారి ప్రతిభను ప్రదర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధానోపాధ్యాయుడు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో ప్రస్తుతం వివిధ బ్యాంకులలో రూ.6 లక్షలకు పైగా దాతలు సమకూర్చిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయని తెలిపారు. ఈ డిపాజిట్ల నుండి వచ్చే వడ్డీని నగదు బహుమతులను అందించడానికి ఉపయోగిస్తున్నామన్నారు. దీనితో పాటు,పదో పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు దాతలు నగదు బహుమతులతో ప్రోత్సాహం అందిస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో, వారు ఎఫ్‌డీల విలువను పెంచడానికి ప్రయత్నిస్తున్నామని, ఫలితంగా భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని నగదు బహుమతులు అందజేయబడతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దాత జాన్ బాబు, ఎస్ ఎంసీ చైర్మన్ జీ కుమార్, వైస్ చైర్‌పర్సన్ వీర వనిత, ఫస్ట్ అసిస్టెంట్ ఎస్ రవి ప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ పీ.నాగేశ్వరరావు, యస్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ

(మొదటిపేజీ తరువాయి)



సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ పామర్రు మండల పరిధిలోని మండల పరిషత్ పాఠశాలల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశాన్ని వివరించి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ పామర్రు మండలంలోని అరండల్ పేట-1,2, కొత్తపేట, నడిచెరువు, పెదమద్దాలి, అంబేద్కర్ కాలనీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, ఫౌండేషన్ ప్లస్ బాలుర, బాలికల పాఠశాలలను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్లుగా, ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రాథమిక పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందన్నారు. జిల్లా కలెక్టర్ గా కాకుండా ఒక కుటుంబ సభ్యునిగా వచ్చి మార్పుల వలన కలిగే ప్రయోజనాలు తెలియజేస్తున్నానన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత విధానంలో ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు అన్ని తరగతులకు పాఠాలు చెప్పడం జరుగుతోందని, అది విద్యార్థులకు భారమయ్యే అవకాశం ఉందన్నారు. అలా కాకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండటం వలన ఎంతో మేలు జరుగుతుందని, చిన్నారులు బాగా చదువుకుని మంచి జ్ఞానం సంపాదించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తట్టుకొని ముందుకెళ్లాలంటే ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను అందిపుచ్చుకొని అందరూ సహకరించాలన్నారు. తల్లిదండ్రులందరూ ఈ విషయమై ఒకసారి మరల ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల భవనాలు సరిగా లేక పెచ్చులూడే ప్రమాదం ఉందని, మరి కొన్నిచోట్ల ప్రత్యేక గదులు లేవని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ పరిస్థితిలో ప్రభుత్వం కల్పించే సమీపంలోని ఇతర పాఠశాలలకు తమ పిల్లలను పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొన్ని పాఠశాలల్లో చదువు రాక విద్యార్థులు పదవ తరగతి పాస్ కాలేని పరిస్థితి ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. జిల్లాలో 1700 పాఠశాలలు ఉన్నప్పటికీ ఈ పాఠశాల కి అదే పనిగా తామంతా ఎందుకు వచ్చినట్లు అనే విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించాలన్నారు. ఈ సందర్భంగా పామర్రులోని ఫౌండేషన్ ప్లస్ బాలుర పాఠశాల, ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మురుగు కాలువలు గుర్రపు డెక్కతో నిండి దుర్వాసన వెలువడుతూ ఉండటంతో జిల్లా కలెక్టర్ వెంటనే కాలువలు సరిచేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి ఎ.సలీమ్ ను ఆదేశించారు. ఆ కాలువ గుడివాడు-పామర్రు అండర్ పాస్ జాతీయ రహదారిలో భాగంగా అనుసంధానమై ఉండటంతో నీళ్లు నిలిచి ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత జాతీయ రహదారి అధికారికి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు పాల్గొన్న పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ విద్యా విధానంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఐదో తరగతి వరకు ఇద్దరు ఉపాధ్యాయులతో చదువు మామూలుగా ఉంటుందని అదే కనుక 5 మంది ఉపాధ్యాయులు ఉండడం వలన ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దేందుకు అవకాశం కలుగుతుందన్నారు. అంతే కాకుండా విద్యతో పాటు నీతి కథలు, ఆటలు తదితర ఎన్నో వినూత్న విద్య కార్యక్రమాలు అమలు చేయుటకు వీలుంటుందన్నారు. ఒక్కో సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండడం వలన విద్యార్థులు చాలా బాగా చదువు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను తల్లిదండ్రులు బాగా అర్థం చేసుకొని ప్రభుత్వ నిర్ణయానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే, ఇతర అధికారులు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ఉన్న గంగానమ్మ చెరువును పరిశీలించారు. చెరువు చుట్టూ ఉన్న పిచ్చి చెట్లను, తుంగను వెంటనే తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు, ఉపవిద్యాశాఖాధికారి పద్మారాణి, ఎంఈఓ పద్మవాణి, తహసిల్దార్ జి. రవికాంత్, ఎండిఓ కె.జ్యోతి, ఆర్ ఐ రాము తదితర అధికారులు పాల్గొన్నారు.





## వికాస్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ

### నేటి నుంచి నున్న హైస్కూల్‌లో తరగతులు ప్రారంభం



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** రూరల్ మండలం నున్నలోని జడ్పీ హైస్కూల్లో, వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ పరీక్షకు ఈ నెల 3వ తేదీ నుంచి ఉచిత శిక్షణను ప్రారంభించనున్నట్లు కళాశాల సెక్రటరీ నరెడ్ల సత్యనారాయణ రెడ్డి తెలిపారు. విజయవాడ రూరల్‌లోని నున్న, పాతపాడు, పీ నైనవరం, అంబాపురం, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, గన్నవరం మండలంలోని సూరంపల్లి, ముస్తాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన వారు నేరుగా నున్న హై స్కూల్ లో జరిగే ఉచిత శిక్షణకు హాజరుకావచ్చన్నారు. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. గతేడాది కూడా కోచింగ్ ఇచ్చామని, ఎంతోమంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని వివరించారు.

## 11న 7300 ఎంఏహెచ్ బ్యాటరీతో ఐక్యూ జెడ్10 లాంచ్




**విజయవాడ, ఏప్రిల్ 2, మేజర్ న్యూస్ :** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ జెడ్10 సిరీస్ ను 2025 ఏప్రిల్ 11న భారత్ లో లాంచ్ చేయనుంది. ప్రధానంగా కళాశాల విద్యార్థులు, యువ నిపుణులను లక్ష్యంగా చేసుకున్న ఐక్యూ జెడ్10 భారతదేశపు మొట్టమొదటి, అతిపెద్ద 7300 ఎమ్ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్ ఎవర్ 1 ఇది భారీ వాడకంతో కూడా రెండు రోజులకు పైగా సులభంగా ఉంటుంది. ఇది 0.789 సెంటీమీటర్ల మందంతో భారతదేశపు స్లిమ్ 7300 ఎమ్ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్ 2, ఇది విద్య, సామాజిక జీవితం, పాఠ్యేతర కార్యకలాపాలను నిరంతరం సమతుల్యం చేసే యువ మెగా టాస్కర్లకు సరైన ఎంపిక. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 ప్రాసెసర్ పై పనిచేసే ఐక్యూ జెడ్10 8.2ఎల్ ం కంటే ఎక్కువ ఆకట్టుకునే ఎంటియు బెంచ్ మార్క్ స్కోర్ తో నిలుస్తుంది. సెగ్మెంట్3 లో 5000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్ నెస్ తో ప్రకాశవంతమైన క్వాడ్ కర్వ్డ్ అమోఎల్ఈడీ డిస్ ప్లేను కలిగి ఉంది. ఐక్యూ జెడ్ 10 లో 90 వాట్ల ఫ్లాష్ ఛార్జ్ కూడా ఉంది. ఇది ఎల్లప్పుడూ ప్రయాణంలో ఉండే యువతకు అనువైనది. ఐక్యూ జెడ్10 ప్రీమియం సౌందర్య డిజైన్ ను కలిగి ఉంది. ఇది స్టైలిష్ ఫ్రేమ్, విజువల్ గా సిమెట్రిక్ ఫ్రంట్, బ్యాక్ డ్యూయల్ కర్వ్ లను కలిగి ఉంది. విలాసవంతమైన స్టెల్లార్ బ్లాక్ అత్యాధునిక గ్లేసియర్ సిల్వర్ అనే రెండు ఆకర్షణీయమైన కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉండనుంది.

## ఎంపీపీ కార్యాలయములో సర్వసభ్య సమావేశం



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఎంపిడిఓ సుధా ప్రవీణ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సభ సమావేశానికి పి.సి చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఎంపీడీవో సుధా ప్రవీణ్ ఎంపీపీ వెంకటల్ కుమారి జెడ్పిటిసి యాదగిరి సత్యనారాయణ వారసవక్షంలో దృశ్యాలువాలు కప్పి సన్మానించారు కోడూరు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆయా శాఖల వారు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు ఈ సర్వసభ్య సమావేశానికి కోడూరు మండల జడ్పిటిసి యాదవ రెడ్డి సత్యనారాయణ, కోడూరు ఎంపీటీసీ కొండవీటి సూర్యకుమారి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆర్థిక వ్యవస్థ నాశనం





## అప్పులు తీర్చడానికే కష్టంగా మారిన బడ్జెట్

## విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మెరుగుపరుస్తాం..

## పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి కోసం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తా

## సుజనా మిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి నారాయణ

**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరితో కలిసి ఆయన భవానిపురంలో సుజన మిత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో డివిజన్ కోఆర్డినేటర్లను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునే వ్యవస్థను రూపొందించారు. సుజనా మిత్రలకు ఇచ్చిన ఎలక్ట్రిక్ బైకులను ఎమ్మెల్యే సుజనా కూటమి నేతలతో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుజన చౌదరి తనకు మంచి స్నేహితుడని ఇద్దరం కలిసి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేశామన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనాకి అపారమైన అనుభవం ఉందని, ప్రజాసేవకే ఆయన నిత్యం తపిస్తారని చెప్పారు. 2014-19 మధ్య పురపాలక శాఖకు బడ్జెట్ ఉండేదన్న మంత్రి నారాయణ ఇప్పుడు మాత్రం గత ప్రభుత్వం తీసుకున్న లోన్లు అప్పులు కట్టడానికి బడ్జెట్ సరిపోతుందన్నారు. 2019 లో ఏఐఐబి నుంచి 5380 కోట్ల నిధులు తీసుకొచ్చామని, కానీ గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్స్ ఇవ్వకపోవడం వల్ల ఆ నిధుల విడుదల నిలిచిపోయిందనీ గుర్తుచేశారు. గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135లీటర్ల నీరందించే అవకాశం కలిగి ఉండేదన్నారు. మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. విజయవాడ పశ్చిమ అభివృద్ధికి తన వంతు సహకారం పూర్తిగా అందిస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సుజనా మిత్ర ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా 22 మంది సుజన మిత్ర లకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అంద చేశారు.. ఈ కార్యక్రమంలో కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు వంగవీటి రాధాకృష్ణ, సామినేని ఉదయభాను, నాగుల్ మీరా, ఎమ్ ఎస్ బేగ్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, కూటమి నేతలు బొమ్మసాని సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో ఉచిత పాలిసెట్ కోచింగ్

### పాలిసెట్ దరఖాస్తుకు ఏప్రిల్ 15 ఆఖరు తేదీ

### పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 30(బుధవారం)

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** పిన్న వయస్సులోనే ఉపాధి అవకాశాలు లభించే పాలిటెక్నిక్ విద్యను అభ్యసించేందుకు గుడ్లవల్లేరు ఎఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ ఆర్ పాలిటెక్నిక్ కళాశాల పాలిసెట్-2025 ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత పాలిసెట్ శిక్షణ నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 3, 2025 గురువారం నుండి ప్రారంభమయ్యే శిక్షణ గురించి ప్రిన్సిపాల్ ఎన్. రాజ శేఖర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసిన గుడ్లవల్లేరు పరిసర ప్రాంత విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ముందుగా నమోదు చేసుకున్న విద్యార్థులకు మాత్రమే శిక్షణలో పాల్గొనే అవకాశం ఉంటుందని, ఈ శిక్షణలో గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం వంటి ముఖ్య విషయాలపై పాఠాలు బోధించబడతాయని, అలాగే ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఉచితంగా నిర్వహిస్తామని, స్టడీ మెటీరియల్ అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం గురించి మరిన్ని వివరాలను మా కళాశాలకు వచ్చి లేదా ఫోన్ నంబర్లలో 7997508931, 7997132636 సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ భవిష్యత్తు కోసం పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సన్నద్ధం కావాలని ప్రిన్సిపాల్ తెలియజేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 61 పట్టణాలలోని 410 పరీక్ష కేంద్రాలలో సుమారు 1,50,000 మంది విద్యార్థులు హాజరయ్యే 2025 పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 30న జరుగుతుంది. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే ఓసి, బిసి విద్యార్థులు రు.400, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.100 ప్రవేశ రుసుమును సమీపంలోని నెట్ సెంటర్లలో లేదా అధికారిక వెబ్సైట్ https://polycetap.nic.in ద్వారా ఏప్రిల్ 15 సాయంత్రం 5 గంటల లోపు మాత్రమే చెల్లించే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ రాజశేఖర్ వివరించారు.

## పశు ప్రదర్శనలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు ఏప్రిల్ 2 మేజర్ న్యూస్:** తెనాలి మార్కెట్ యార్డ్ ఆవరణలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగుతున్న పశు ప్రదర్శనలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పశు సంపద అంతరించిపోతున్న తరుణంలో ఆలపాటి వంటి ఔత్సాహికులు పశు ప్రదర్శన ఏర్పాటు చేసి రైతులను చైతన్యవంతం చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు పశు ప్రదర్శనలో ఉత్సాహంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పామర్రు నియోజకవర్గం నుండి కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ కూడా పాల్గొన్నారు.

# మచిలీపట్నం మణిహారం శ్రీ విక్టోరియా మెమోరియల్ బిల్డింగ్, పబ్లిక్ లైబ్రరీ





## అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి సారించాలి

## సాహితి మిత్రులు అధ్యక్షులు బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరం నడిబొడ్డులో ఎంతో చరిత్ర కలిగిన శ్రీ విక్టోరియా మెమోరియల్ బిల్డింగ్, పబ్లిక్ లైబ్రరీ(టౌన్ హాల్) గత కొన్ని సంవత్సరాలుగా మూసివేయడం అత్యంత బాధాకరమని మచిలీపట్నం సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. బుధవారం మచిలీపట్నంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా కొన్ని వేల మీటింగ్లు నిర్వహించిన టౌన్ హాలు దేవాలయ ధర్మాదాయ శాఖలో పర్యవేక్షణలో ఉండి మూతబడి పోవడం అత్యంత అవమానకరమని అన్నారు. జిల్లా కలెక్టర్ బాలాజీ దీనిపై దృష్టి సారించాలని బాలాజీ కోరారు. ఆంధ్ర స్వారస్వత సమితి, సాహితీ మిత్రులు, శ్రీ సరస్వతి కళా సమితి, మచిలీపట్నం రంగస్థలం కళాకారులు వంటి లయన్స్ క్లబ్ రోటరీ క్లబ్ వంటి సంస్థల ద్వారా ఎందరో సినీ తారలు టీవీ నటినటీమణులు నటించిన వేదిక టౌన్ హాల్ అని బాలాజీ గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ఉగాదికి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్నికలకు నిర్వహణలో, లైబ్రరీ నిర్వహణలో టౌన్ హాలుకు పెట్టింది పేరని బాలాజీ తెలియజేశారు. విశాలమైన ప్రాంగణంతో పార్కింగ్ సదుపాయం కలిగి ఓపెన్ ఆడిటోరియం కూడా ఉన్న టౌన్ హాలును తక్షణమే రిపేర్లు చేయించి మచిలీపట్నంలోని స్వచ్ఛంద సంస్థలు సాహిత్య సంస్థలు కళాకారులకు ప్రభుత్వ కార్యక్రమాలకు అనుగుణంగా ఉండే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్కు బాలాజీ విజ్ఞప్తి చేశారు.టౌన్ హాల్ కు అనుబంధంగా ఉన్న బిల్డింగును రాజకీయాలతో ముడిపడి సచివాలయం కు కేటాయించడం సరైన నిర్ణయం కాదని బాలాజీ అన్నారు.

టౌన్ హాల్లో సుందరమైన మొక్కలు చిన్న పిల్లలకు ఆట వస్తువులతో కూడిన పార్కును కూడా ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకు రావాలని బాలాజీ అన్నారు... టౌన్ హాల్లో కుర్చీలు మైక్ సెట్ లైటింగ్ ఏర్పాటు చేసి కనీస అద్దెతో నిర్వహణ చేయించి అందుబాటులోకి తీసుకు రావాలని బాలాజీ కోరారు.మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలశౌరి, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక దృష్టి సారించి అధికారులతో మాట్లాడి టౌన్ హాల్‌ను మచిలీపట్నం నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు.

# తరగతికో ఉపాధ్యాయుడు ఉంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

**పెదపారుపూడి ఏప్రిల్ 2 మేజర్ న్యూస్ :** ప్రాథమిక పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో తరగతికో ఉపాధ్యాయుడు చదువు నేర్పించడం వలన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం పెదపారుపూడి మండలంలోని మహేశ్వరపురం, భూషణగుళ్ళ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేసే పునాది బాగుండాలని, అదే వారి మంచి భవిష్యత్తుకు దారి చూపుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు చాలా తెలివైనవారని, ఉపాధ్యాయ పరీక్షల్లో సరిగా రాయలేని వారు, తప్పిపోయిన వారు ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతుంటారన్నారు. అయితే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి మార్కులు వస్తుంటాయని అది ఎందుకు జరుగుతుందో తెలుసా అని ప్రశ్నిస్తూ అక్కడ ప్రతి ఒక్క తరగతికి ఒక ఉపాధ్యాయుడు చదువు చెప్పడం వల్ల విద్యార్థులు చదువు బాగా నేర్చుకునే అవకాశం కలిగిందన్నారు. అదే పద్ధతిలో ప్రభుత్వ పాఠశాలల్లో 1,2 తరగతులు ఉన్న పాఠశాలను ఎక్కడికక్కడ ఏ మార్పు చేయకుండా అలాగే ఉంచడం జరుగుతుందని, 3,4,5 తరగతులను సమీపంలో ఉన్న ఇంకొక ప్రాథమిక పాఠశాలకు మార్చడం వలన అక్కడ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఎక్కువ సమయం కేటాయించి శ్రద్ధతో చదువు చెప్పే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఒకే చోట ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 తరగతులు ఇద్దరు



ఉపాధ్యాయులే ఉంటారని, 1, 2 తరగతులకు ఒక ఉపాధ్యాయుడు, మూడు, నాలుగు, ఐదు తరగతులకు ఇంకొక ఉపాధ్యాయుడు చదువు చెప్పడం వలన విద్యార్థులకు ఏమి చదువుకుంటున్నామో తెలియని అయోమయ పరిస్థితిలో ఉంటున్నారని వివరించారు. ఏది ఏమైనప్పటికీ తల్లిదండ్రుల నిర్ణయం మేరకే పాఠశాల తరగతులు మార్చడం జరుగుతుందని, వారి అంగీకారం లేకుంటే తరగతులు మార్చడం జరగదని స్పష్టం చేశారు. పిల్లలు బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్క తల్లిదండ్రి ఆ దిశగా ఒకసారి ఆలోచించాలని కలెక్టర్ వారిని కోరారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిఇఓ పివిజె రామారావు, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, ఎంఈఓ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999